క్లుప్తంగా

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



నిజామాబాద్ సిటీ: కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన 4లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, లేదంటే రద్దు చేసేవరకు పోరాటాలు కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 4లేబర్ కోడ్‌లను పార్లమెంట్‌లో ఆమోదించినందుకు నిరసనగా సెప్టెంబర్ 23ను బ్లాక్‌డేగా నిర్వహిస్తున్నామన్నారు. ఈమేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌వద్ద కేంద్రం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. నూర్జహాన్ మాట్లాడుతూ.. గతంలో కార్మికులకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడంతో కార్మిక వర్గానికి తీరని నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు సుధాకర్, శివ భూమయ్య, నర్సింగ్ రావు, గంగాధర్, కటారి రాములు, ముత్తన్నా, నరేందర్, రాజన్న, భూమన్న, గంగాధర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



డిచ్‌పల్లి: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి (హెచ్‌ఈవో) శంకర్ సూచించారు. మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి, రాంపూర్, యానంపల్లి తండా, దూస్‌గాం తదితర గ్రామాల్లో సోమవారం వైద్య సిబ్బంది పర్యటించి, ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వీధుల్లో దోమల మందు పిచికారి చేయించారు. జర్వం సర్వే నిర్వహించారు. శంకర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధచూపాలన్నారు. సిబ్బంది వెంకట్‌రెడ్డి, స్వర్ణ, శోభ, సుజాత, రేణుక, గంగుబాయి, మంజుల, పద్మ పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన



డిచ్‌పల్లి: మండలంలోని యానంపల్లి గ్రామంలో వరి పంటలను సోమవారం వ్యవసాయాధికారులు పరిశీలించారు. వరి పంటలో సుడిదోమ, ఆకు ముడత, బ్యాక్టీరియా, పొటాష్ లోపాలను గుర్తించినట్లు నిజామాబాద్ రూరల్ ఏడీఏ, కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్త విజయ్ కుమార్, ప్రదీప్‌కుమార్, ఏవో సుధామాధురి తెలిపారు. తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలను రైతులకు వివరించారు. సుడిదోమను గమనించిన తొలి దశలో ఎసిఫేట్ 75 ఎస్‌పీ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఉధృతి ఎక్కువైతే లీటరు నీటికి డైనోటేఫ్యూరాన్ 20ఎస్‌పీ 0.4 గ్రాములు లేదా బ్యూప్రొఫెజిన్ 1.6మి.లీ. లేదా పైమెట్రోజిన్ 50 డబ్ల్యూజీ. 0.6 గ్రాములు కలుపుకుని పిచికారి చేయాలని సూచించారు. ఏఈవో నృపేష్‌కుమార్, రైతులు ఉన్నారు.

పురుగు మందులపై అవగాహన



డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి రైతువేదికలో సోమవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పెస్టిసైడ్ డీలర్లకు పంటలకు వచ్చే తెగుళ్ల నివారణకు వాడాల్సిన పురుగుమందులు, వాటి మోతాదు తదితర అంశాలపై వ్యవసాయాధికారులు అవగాహన కల్పించారు. రూరల్ ఏడీఏ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి పంటలో సుడిదోమ, బ్యాక్టీరియా ఎండాకు తెగులు, అగ్గి తెగులు, కంకినల్లి తదితర తెగుళ్ల ఉధృతంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. ఏఏ తెగుళ్లకు ఏ మందులు, ఏ మోతాదులో వాడాలో వ్యవసాయాధికారులు సిఫార్సు చేస్తారని, రైతులకు అంతే మోతాదులో అందించాలని స్పష్టం చేశారు. ఏవోలు, ఏఈవోలు, పెస్టిసైడ్ డీలర్లు పాల్గొన్నారు.

కళాశాలలో దంతవైద్య శిబిరం



నిజామాబాద్ అర్బన్: నగరంలోని నాందేవ్‌వాడలో గల ఎస్సీ డిగ్రీ కళాశాలలో సోమవారం లయన్స్ సహారా ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు విద్యార్థినులకు దంతపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. వైద్యుడు కొండ అమర్‌నాథ్, క్లబ్ ప్రతినిధులు నరసింహరావు, ఉదయసూర్యభగవాన్, రామారావు, నాగలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



ముబారక్‌నగర్‌లో విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్న మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శంకర్



ముబారక్‌నగర్ వాసులకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు

- మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శంకర్
- నగరంలో కొనసాగుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు

నిజామాబాద్ సిటీ: ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శంకర్ సూచించారు. నగరంలో మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం 18వ డివిజన్ ముబారక్‌నగర్‌లో వనమహోత్సవం నిర్వహించారు. స్థానిక పాఠశాల ఆవరణలో అడిషనల్ కమిషనర్ శంకర్ మొక్కలు నాటి, విద్యార్థులతోనూ నాటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, మున్సిపల్‌వాహనం వచ్చినప్పుడు చెత్తను అందించాలని తెలిపారు.

రోడ్లపై, వీధుల్లో చెత్తను పారవేయవద్దని, దాంతో దోమలు, ఈగలు వంటివి వ్యాపించి అంటువ్యాధులు రావడానికి అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో పూలు, పండ్ల మొక్కలు నాటాలని సూచించారు. వాటిని పెంచి పెద్దచేసే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా ఓటరు సర్వే నిర్వహించాలి





ఇందల్వాయిలో బీఎల్‌వోలకు సూచనలిస్తున్న ఆర్డీవో.. సిరికొండలో మాట్లాడుతున్న తహసీల్దార్

ఇందల్వాయి: గ్రామాల్లో జరుగుతున్న ఓటరు సర్వే కార్యక్రమాన్ని తప్పులు లేకుండా సక్రమంగా నిర్వహించాలని ఆర్డీవో రాజేందర్ కుమార్ బీఎల్‌వోలకు సూచించారు. మండలంలోని తిర్మన్‌పల్లిలో జరుగుతున్న సర్వేని సోమవారం ఆయన తనిఖీ చేశారు. సర్వేలో తప్పులు దొర్లకుండా పలు సూచనలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఎల్‌వోల సమావేశంలో పాల్గొన్నారు. ఓటరు నమోదు, తప్పుల సవరణ, పోలింగ్ బూత్‌ల నిర్వహణపై చర్చించారు. తహసీల్దార్ వెంకట్‌రావు, ఆర్ఐ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

26లోగా సవరణలు పూర్తి చేయాలి

సిరికొండ: ఓటరు జాబితాలో ఏవైనా సవరణలు ఉంటే ఈ నెల 26లోగా పూర్తి చేయాలని తహసీల్దార్ రవీందర్‌రావు ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో సోమవారం ఆయన ఓటరు జాబితాపై బూత్ స్థాయి అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలని, జాబితాలో మార్పులు చేర్పులను పకడ్బందీగా చేయాలని తెలిపారు. బీఎల్‌వోలకు కిట్ బ్యాగులను అందజేశారు. ఉప తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మార్ఐ గంగరాజం, ఏఆర్ఐ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎంలో చేరిన బీఆర్‌ఎస్ నేతలు



ఖలీల్‌వాడి: నగరంలోని బీఆర్‌ఎస్ మైనారిటీ లీడర్లు సోమవారం ఎంఐఎం పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వారికి పార్టీ కండువా వేసి, ఎంఐఎంలోకి ఆహ్వానించారు. ఓవైసీ మాట్లాడుతూ.. జిల్లాలో ఎంఐఎం పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. నిజామాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మలక్ పేట్ ఎమ్మెల్యే హైమద్ బలాల, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు షకీల్, భైంసా మున్సిపల్ చైర్మన్ జావెద్, డిప్యూటీ మేయర్ ఇద్రీస్‌ఖాన్, నాయకులు మజాజ్ అలీ, ఫయాజ్, అమర్ ఫారూఖ్ ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌అర్బన్: నగరంలో సోమవారం పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభ పోస్టర్లను సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు రవీందర్, దేవిక, రాకేష్, పాండు, నిరాజ్, రాము, సాయి, మహేష్, వికాస్, శివ ఉన్నారు.

సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాసం అవాస్తవం

డిచ్‌పల్లి: మండలంలోని డిచ్‌పల్లి ఖిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) చైర్మన్ రాంచందర్‌గౌడ్‌పై అవిశ్వాస యత్నం అనేది అవాస్తమని సొసైటీ డైరెక్టర్లు పేర్కొన్నారు. సొసైటీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు డైరెక్టర్లు మాట్లాడారు. తమలో కొంతమంది డీసీవోను కలిసిన మాట వాస్తవమేనని, అయితే సొసైటీ అభివృద్ధి కోసం మాత్రమే చర్చించినట్లు తెలిపారు. చైర్మన్‌పై అసంతృప్తితో డైరక్టర్లు మూకుమ్మడి రాజీనామా అంటూ వచ్చిన వార్తా కథనంలో వాస్తవం లేదని పేర్కొన్నారు. సొసైటీ వైస్ చైర్మన్ కుమ్మరి చిన్నగంగారాం, డైరెక్టర్లు బూస చిన్న నర్సయ్య, ఏలేటి సతీష్‌రెడ్డి, ఎడ్ల శాంసన్, దాసరి రాము, లంబాడి హరిచంద్, బాలమల్లు సాయిలు పాల్గొన్నారు.

నగరంలో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల తనిఖీలు

ఖలీల్‌వాడి: నగరంలోని ఇస్లాంపురకు చెందిన పప్పు అనే వ్యక్తి ఇంట్లో సోమవారం రాత్రి స్టేట్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేశారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెద్ద మొత్తంలో గంజాయి తరలిస్తుండగా నగరానికి చెందిన పప్పును స్టేట్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఇందులో భాగంగా నగరంలోని ఆయన నివాసంలో గంజాయితోపాటు ఇతర మత్తుపదార్థాలు లభిస్తాయనే అనుమానంతో ఎక్సైజ్ అధికారులు సోదాలు నిర్వహించారు. తనిఖీల్లో అధికారులకు ఏమి లభించలేదని తెలుస్తోంది. గతంలో సదరు వ్యక్తిపై కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. పప్పు వెనుక ఓ ప్రజాప్రతినిధి హస్తం ఉందనే ప్రచారం జరుగుతుంది.

నాలుగు కాళ్ల కోడిపిల్ల



నవీపేట: యంచ గ్రా మంలో వంజరి సాయిబాబకు చెందిన కోడిపెట్టకు సోమవారం నాలు గు కాళ్ల కోడిపిల్ల జన్మనిచ్చింది. ఏడు కోడిపిల్లలకు జన్మనివ్వగా ఆరు కోడిపిల్లలు మా మూలుగా పుట్టాయి. ఒకటి మాత్రం నాలుగు కాళ్ల తో జన్మించింది. ఈ వింత దృశ్యాన్ని గ్రామ స్తులు ఆసక్తిగా తిలకించారు.

మంచిప్ప పెద్ద చెరువుకు గండి



మోపాల్: మండలంలోని మంచిప్ప పెద్ద చెరువుకు గండి పడింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బుంగ పడటంతో నీరు వృథాగా కిందికిపోతోంది. గతేడాది కూడా గండి పడి నీరు లీకవుతోందని అధికారులకు చెప్పినా వారు నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలున్నాయి. వర్షాకాలం ప్రారంభకాక ముందే కాంక్రీట్‌తో గండిని పూడ్చాల్సిన అధికారులు పట్టించుకోలేదు. కేవలం బుంగను మట్టితో పూడ్చి తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. కానీ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అలుగు పారుతోంది. వరదలకు మళ్లీ గండి పడింది. అది కాస్తా పెరిగి గండి భారీగా ఏర్పడితే సమస్య తీవ్రమవుతుందని స్థానికులు అంటున్నారు. ఈ చెరువు నుంచే జిల్లా కేంద్రానికి తాగునీరు సరఫరా అవుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గండి ప్రభావంతో చెరువులోని నీరు వృథాగా పోతుండటంతో చెరువు ఖాళీ అవుతోంది. బుంగ ఇలాగే ఉంటే రెండో పంటకు సాగు నీరు అందుతుందో.. లేదోనని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి గండికి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

సంక్షిప్తం

స్టడీ టూర్‌లో జెడ్పీ మాజీ చైర్మన్



నిజామాబాద్ రూరల్: తెలంగాణలోని వివిధ జిల్లాల మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి కర్ణాటకలోని చిక్‌మగ్‌లూర్ స్టడీ టూర్‌కు వెళ్లినట్లు జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు సోమవారం పేర్కొన్నారు. ఈసందర్భంగా చిక్‌మగ్‌లూర్‌లో ఉన్న ఆలయాలు, వాటర్‌ఫాల్స్, పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాంకిషన్‌రావు, దఫేదర్‌రాజు, ప్రభాకర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, లక్ష్మారెడ్డి, పోతన్‌రావు తదితరులున్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



ఇందల్వాయి: తిర్మన్‌పల్లి గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలన చేసినట్లు తహసీల్దార్ వెంకట్‌రావు తెలిపారు. తిర్మన్‌పల్లి-రాంపూర్ మార్గంలో ఉన్న ప్రభుత్వ భూములను సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించామని, ప్రజలకు, రైతులకు అనుకూలంగా ఉండేలా స్థలాన్ని ఎంపిక చేస్తామన్నారు. ఆర్ఐ మోహన్, సర్వేయర్ మోహన్, నాయకులు చింతల కిషన్, చింతల దాసు, సంతోష్ రెడ్డి, గ్రామస్థులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామం చైతన్య నగర్ కాలనీలో సోమవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కార్యదర్శి రమేష్, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దేవకరుణ, నాయకులు వెంకటేష్, శంకర్‌గౌడ్, గంగాధర్, సాగర్, గోపి, పోశెట్టి, లక్ష్మీ, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గుండారం విద్యార్థుల ప్రతిభ



నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ఇటీవల ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ చూపినట్లు ఇన్‌చార్జి హెచ్‌ఎం అహల్య తెలిపారు. ఈసందర్భంగా సోమవారం క్యాడెట్స్ లాస్య, కృష్ణవేణి, యశస్వినిలను వారు అభినందించారు. అలాగే జిల్లా స్థాయి జూడో పోటీల్లో విద్యార్థులు గాయత్రి, అంజలి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు.

పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ నిబంధనలు పాటించని నగరంలోని శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా సమితి నాయకులు కోరారు. ఈమేరకు వారు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షురాలు అంజలి, రఘురాం, నవీన్, సుధాకర్, టోకు, సంధ్య పాల్గొన్నారు.

వర్ని ఏఎంసీ చైర్మన్‌గా సురేష్

వర్ని: వర్ని ఏఎంసీ చైర్మన్‌గా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ బాబాను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధ్యక్షులుగా మోస్రా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తిమీర్‌కార్ లక్ష్మణ్, సభ్యులుగా నిమ్మలపూడి పుల్లాజీ, మెగావత్ సంతోష్, గొరారం రమేష్ గౌడ్, షేక్ అహ్మద్, వేములపల్లి సుధాకర్ రావు, షేక్ మహబూబ్, పార్వతి ప్రవీణ్, బట్టు నాగయ్య, నర్సడిగ్గ లావణ్య, వంగా సాయగౌడ్, తాళ్లూరి మహేష్, ఒరిక గంగాధర్‌లను నియమించింది.

ఉర్దూ అకాడమీ చైర్మన్‌ను కలిసిన ఏఎంసీ చైర్మన్



మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి)లోగల రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్‌ను సోమవారం నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ముప్ప గంగారెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తాహెర్‌ను ఏఎంసీ చైర్మన్ సన్మానించారు. అంతరెడ్డి రాజారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గోర్కంటి లింగం, గంగాప్రసాద్, ఎల్లయ్య, ప్రతాప్‌సింగ్, సతీష్‌రెడ్డి, సాయిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన రొక్కం సంపత్‌రెడ్డి ఇటీవల కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా సోమవారం ఆయన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి, సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డైరెక్టర్‌ను ఎమ్మెల్యే సత్కరించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ లింబాద్రి, భానుచందర్, భాస్కర్‌రెడ్డి, రాజేందర్, నీరజ్, శ్రీనివాస్‌రెడ్డి, రాకేష్, అఖిల్, శ్రీనివాస్, చిన్నకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ చీఫ్‌ను కలిసిన నాయకులు



ఖలీల్‌వాడి/నిజామాబాద్ నాగారం/సిరికొండ: తెలంగాణ(పీసీసీ) ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లో సోమవారం తెలంగాణ ఏరుకుల గిరిజన పోరాట సాధన సమితి(కుర్రు) రాష్ట్ర అధ్యక్షుడు కోనేరు సాయికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు కలిసి సన్మానించారు. అలాగే జిల్లా పద్మశాలి సంఘ నాయకులు, సిరికొండ మండల కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా పీసీసీ అధ్యక్షుడిని కలిసి సన్మానించారు.



ప్రధాని మోదీ ప్రపంచస్థాయి నాయకుడు



పేదలకు దుప్పట్లు అందిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

ఖలీల్‌వాడి: మూడోసారి భారతదేశ ప్రధానిగా సేవాలందిస్తున్న నరేంద్రమోదీ నేడు ప్రపంచ స్థాయి నాయకుడిగా ఎదిగారని, ఇది భారతీయులంతా గర్వించదగ్గ విషయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారయణ అన్నారు. మోదీ జన్మదినం సందర్భంగా 15రోజుల పాటు జరిగే సేవా మహాజ్ఞాన కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో ఆయన నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న నరేంద్రమోదీ జన్మదినానికి జిల్లా వ్యాప్తంగా సేవాకార్యక్రమాలు నిర్వహించి, ఆయనకు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట



జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

జక్రాన్‌పల్లి : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, క్రీడలకు పెద్ద పీట వేస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, మండల స్థాయి క్రీడా పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలోనే ప్రతి మండలంలో ఒక ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ప్రారంభిస్తామన్నారు. రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతామన్నారు. త్వరలోనే రైతులకు రైతు భరోసాతో పాటు పండించిన ధాన్యానికి రూ.500 బోనస్ అందజేస్తామని తెలిపారు. అక్టోబర్ 2 నుంచి రేషన్‌కార్డుల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి డిజిటల్ కార్డులను అందజేసి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. మండలంలో మరిన్ని అభివృద్ధి పనులను నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, సాయరెడ్డి, చిన్నారెడ్డి, శేఖర్‌గౌడ్, అనంత్‌రెడ్డి, కాట్‌పల్లి నర్సారెడ్డి, బాల్‌కిషన్, గంగారెడ్డి, వినోద్, లక్ష్మణ్, తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో సతీష్‌కుమార్, ఎంఈవో శ్రీనివాస్, హెచ్‌ఎం లింగన్న పాల్గొన్నారు.

సమాచారం..

నేడు నగరంలో కరెంట్ కోత

సుభాష్‌నగర్: నగరంలోని డీ-2 సెక్షన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 8గంటల నుంచి 9.30గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టౌన్-2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఫీడర్ పరిధిలోని రాష్ట్రపతిరోడ్, గాంధీ చౌక్, హతైగల్లి, హెడ్ పోస్టాఫీస్, నెహ్రూ పార్క్, బీఎస్ఎన్ఎల్ ఆఫీస్, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

నేడు విధుల్లో చేరనున్న మున్సిపల్ డిప్యూటీ కమిషనర్



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ తిరిగి విధుల్లోకి చేరనున్నారు. రెండు నెలల క్రితం వ్యక్తిగత సెలవులపై ఆయన విదేశాలకు వెళ్లారు. సెలవులు ముగియడంతో రాజేంద్ర కుమార్ తిరిగి డిప్యూటీ కమిషనర్‌గా మంగళవారం బాధ్యతలు చేపట్టనున్నారు.

ఆధ్యాత్మికం..

ఘనంగా ఊర పండుగ



మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఊర పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో వారం రోజుల ముందుగానే ముడుపులు వేశారు. గ్రామ దేవతల విగ్రహాలు తయారు చేసి డప్పు వాయిద్యాల నడుమ ఊరేగించి ప్రతిష్ఠించారు. బోనాలతో శోభాయాత్ర నిర్వహించి గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. వీడీసీ ప్రతినిధులు గోవూరు నరేష్‌రెడ్డి, దేవిదాస్, చింతకుంట సాయిరెడ్డి, సంజీవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	76,400	వెండి (కిలో)	92,500
22 క్యారెట్స్	70,485		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	40	70
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	60	90	దోసకాయ	25	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	60	90	గోబిగడ్డ	25	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	60	80
వంకాయ	30	60	బీట్‌రూట్	30	50
పాలకూర	70	110	కరివేపాకు	40	60
మెంతికూర	90	140	చామగడ్డ	40	60
కొత్తిమీర	80	120	గోరుచిక్కుడు	30	50
పుదీనా	80	120	చిక్కుడుకాయ	70	100
క్యాప్సికం	50	75			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	35: చిన్నకథ కాదు (తెలుగు)-4.30, మత్తు వదలరా(తెలుగు)- 7.20 10.25
స్క్రీన్-2	సరిపోదా శనివారం (తెలుగు) - 1.30, 7.25
స్క్రీన్-3	ట్రాన్స్‌ఫార్మర్స్ (ఇంగ్లీష్ 3డీ) - 11.00, 4.40, 10.35, ప్రేమనగర్ (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫైలం పిలగా(తెలుగు)-1.15, మత్తు వదలరా - 2(తెలుగు) - 4.00, 7.00, 10.00
స్క్రీన్-2	ట్రాన్స్‌ఫార్మర్స్ వన్ (3డీ ఇంగ్లీష్) - 11.00, 4.35, యుద్ధ (హిందీ) - 1.30 7.05, గొర్రెపురాణం(తెలుగు)-10.10
స్క్రీన్-3	35 : మత్తువదలరా-2 -1.15, సరిపోదా శనివారం - 4.15 10.30, తుంబడ్ (హిందీ) - 7.50
స్క్రీన్-4	టికెట్స్(తెలుగు)-10.20, తుంబడ్(హిందీ) - 1.00, మనం(తెలుగు)-3.40, మాయాబజార్-7.05, స్త్రీ-2(హిందీ)-10.10
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	మత్తువదలరా-2 (తెలుగు)
నటరాజ్	యుద్ధ (హిందీ)
విజయ్	ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)